# స్వర్గలోకపు సుకన్యలు (హూర్)

**అంశం : 255**

**అంశం : 256**

**కొంతమంది స్వర్గలోకపు సుకన్యలు ఎర్రని వజ్రం వలె ఎర్రగా ఉంటారు.**

**అంశం : 257**

**స్వర్గలోకపు సుకన్యలు అనుపమాన సౌందర్యంతో పాటు సౌశీల్యంలోనూ, సిగ్గూబిడియాలలోనూ సాటిలేనివారుగా ఉంటారు.**

**అంశం : 258**

**మానవులకు చెందిన స్వర్గలోకపు సుకన్యలను అంతకుముందు ఏ మానవుడూ తాకి ఉండడు. అలాగే జిన్నులకు చెందిన స్వర్గలోకపు దివ్యకన్యలను అంతకు ముందు ఏ జిన్నాతూ తాకి ఉండడు.**

"ఈ మహాభాగ్యాల మధ్య సిగ్గులొలికే చూపులు గల సుకన్యలు ఉంటారు. ఈ స్వర్గవాసులకు పూర్వం వారిని ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతు గానీ తాకి ఉండలేదు. కనుక మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు నిరాకరించగలరు? వారు కెంపుల మాదిరిగా ఎంతో అందంగా ఉంటారు. మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు?" (ఖుర్‌ఆన్, రహ్మాన్: 56-59)

**వివరణ :** గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే విశ్వసించి సత్కార్యాలు చేసిన మానవుల వలె విశ్వసించి సత్కార్యాలు చేసిన జిన్నాతులు (అగ్నితో సృజించ బడిన జీవులు) కూడా స్వర్గంలోకి ప్రవేశిస్తారు. ఏవిధంగానయితే మానవులయిన పురుషులకు స్వర్గంలో మానవజాతికి చెందిన స్త్రీలు, స్వర్గలోకపు దివ్యకన్యలు ప్రసాదిం చబడతాయో అదేవిధంగా పురుష జిన్నాతులకు కూడా స్వర్గంలో జిన్నాతులైన స్త్రీలు, స్వర్గలోకపు దివ్యకన్యలు ప్రసాదించబడతారు. అనగా మానవజాతికి చెందిన పురు షులకు సజాతీయులైన భార్యలు, జిన్నాతుల జాతికి చెందిన పురుషులకు సజా తీయులైన భార్యలు లభిస్తారు. (అల్లాహ్‌కే సర్వం ఎరుక)

**అంశం : 259**

**స్వర్గలోకపు సుకన్యలు ఎంత బిడియస్తులుగా ఉంటారంటే వారు తమ భర్తలను తప్ప ఏ పరపురుషుని వైపూ కన్నెత్తి చూడరు.**

## అంశం : 260

**స్వర్గలోకపు సుకన్యలు గ్రుడ్డు క్రింద దాగి ఉండే పొర కంటే మృదువుగా, నాజూకుగా ఉంటారు.**

"వారి దగ్గర తమ చూపులను నిగ్రహించుకునే అందమైన కళ్ళు గల స్త్రీలు ఉంటారు. వారు గ్రుడ్డు గుల్ల క్రింద దాగి ఉండే పొరలాంటి కోమలాంగులు."

(ఖుర్ఆన్, సాఫ్ఫాత్ : 48-49)

## అంశం : 261

**స్వర్గలోకపు సుకన్యలు ఎంత అందంగా, నల్లని కనులతో, ముత్యాల వలె తెల్లగా, ఆభరణాల పెట్టెలో సురక్షితంగా ఉంచబడిన వజ్రాల వలె ఉంటారు.**

"వారి కొరకు అందమైన కళ్ళు గల 'హూర్ లు' (స్వర్గలోకపు సుకన్యలు) ఉంటారు. వారు దాచిపెట్టిన ఆణిముత్యాల మాదిరిగా ఎంతో అందంగా ఉంటారు. ఇదంతా వారు ప్రపంచంలో చేస్తూ వచ్చిన కర్మలకు ప్రతిఫలంగా వారికి లభిస్తుంది."

(ఖుర్ఆన్, వాఖిఅహ్ : 22-24)

## అంశం : 262

**స్వర్గలోకపు దివ్యకన్యలతో స్వర్గవాసులైన పురుషుల వివాహం జరుగుతుంది.**

"(వారితో ఇలా అనబడుతుంది): 'మీరు చేస్తూ ఉండిన కర్మలకు ప్రతిఫలం గాహాయిగా తినండి, త్రాగండి. వారు వేయబడిన ఆసనాలపై దిండ్లకు ఆనుకుని ఎదురెదురుగా కూర్చొని ఉంటారు. మేము వారికి అందమైన కళ్ళు గల సుందరా ంగులనిచ్చి వివాహం చేస్తాము."

(ఖుర్ఆన్, తూర్ : 19-20)

## అంశం : 263

**స్వర్గలోకపు దివ్యకన్యలు తమ భర్తలతో సమానమైన వయస్సును కలిగి ఉంటారు.**

"వారి పక్కన సమ వయస్కులైన, బిడియస్తులైన భార్యలు ఉంటారు. ఈ వస్తువులే లెక్కల రోజున మీకు ప్రసాదించబడతాయని వాగ్దానం చేయబడుతోంది."

(ఖుర్ఆన్, సాద్ : 52-53)

## అంశం : 264

**అందమైన ముత్యాల గుడారాలు స్వర్గలోకపు దివ్యకన్యల నివాసాలయి ఉంటాయి. అక్కడ స్వర్గవాసులైన పురుషులు వారిని కలుసుకుంటారు.**

"గుడారాలలో సురక్షితంగా ఉంచబడిన సుందరీమణులు (హూర్) ఉంటారు. మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు?"

(ఖుర్ఆన్, రహ్మాన్ : 70-71)

## అంశం : 265

**స్వర్గలోకపు దివ్యకన్యలు స్వర్గంలో తమ భర్తల గౌరవార్థం గీతమాలపిస్తారు.**

హజ్రత్ అనస్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ఈ విధంగా పేర్కొన్నారు: "స్వర్గంలో పెద్ద పెద్ద కళ్ళు గల స్వర్గలోకపు సుకన్యలు 'మేము, అనగా అందమైన, సత్ప్రవర్తన గల సుకన్యలము, మా ప్రియమైన భర్తల కొరకు సురక్షితం కావించబడ్డాము' అంటూ పాడతారు. (దీనిని తిబ్రానీ ఉల్లేఖించారు, సహీహ్)[1]

## అంశం : 266

**విశ్వాసుల కొరకు అల్లాహ్ తరపున స్వర్గలోకపు దివ్యకన్యలు నిర్ణయించబడ్డారు.**

హజ్రత్ మఆజ్ బిన్ జబల్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) ఈ విధంగా పేర్కొన్నారు: "ఏ భార్య అయినా తన భర్తకు కష్టం కలిగించినట్లయితే పెద్ద కళ్ళు గల స్వర్గలోకపు దివ్యకన్యల్లో నుంచి ఒక స్త్రీ ఈ విధంగా పలుకుతుంది: "అల్లాహ్ నిన్ను నాశనం చేయుగాక. ఇతడికి కష్టం కలిగించకు. ఇతడు కేవలం కొన్ని రోజుల కొరకు నీ వద్దకు వచ్చాడు. త్వరలోనే ఇతడు నిన్ను వదిలి మా వద్దకు వచ్చేస్తాడు." (దీనిని ఇబ్నె మాజహ్ ఉల్లేఖించారు)[2]

హజ్రత్ బురైదహ్ (ర) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స) ఈ విధంగా పేర్కొన్నారు : "నేను స్వర్గంలో ప్రవేశించినప్పుడు ఒక యువతి నన్ను ఆహ్వానించింది. నేను ఆమెను ప్రశ్నించాను: "నీవు ఎవరికోసం?" ఆమె "జైద్ బిన్ హారిసహ్ కొరకు" అని సమాధానమిచ్చింది. (దీనిని ఇబ్నె అసాకిర్ ఉల్లేఖించారు, సహీహ్)[3]

## అంశం : 267

**ప్రతీకారం తీర్చుకునే సామర్థ్యముండి కూడా ఏ వ్యక్తయినా ప్రతీకారం తీర్చుకోకుంటే అతడు స్వర్గంలో తాను ఇష్టపడిన సుకన్య (స్వర్గలోకపు కన్య)ను వివాహమాడతాడు.**

**వివరణ కొరకు 'అంశం - 381'లోని హదీసును అధ్యయనం చేయండి.**

---

**అథః సూచికలు :**

1. సహీహుల్ జామిఉస్సగీర్, లిల్ అల్‌బానీ, హదీస్ నెం : 1598
2. సునన్ ఇబ్నెమాజహ్, లిల్ అల్‌బానీ, అల్ జుజ్ఉల్ అవ్వలు, హదీస్ నెం : 1638
3. సహీహ్, అల్ జామిఉస్సగీర్, లిల్ అల్‌బానీ, హదీసు నెం : 3361